క్లుప్తంగా

'క్రీడలతోనే ఆరోగ్యం'



ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డికి సభ్యత్వం అందజేస్తున్న అసోసియేషన్ బాధ్యులు

నారాయణఖేడ్: క్రీడలతో ఆరోగ్యం, శరీరధారుడ్యం చేకూరుతుందని ఖేడ్ షటిల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు, స్పోర్ట్స్‌క్లబ్ ఉపాధ్యక్షుడు అబ్దుల్ సాజిద్ పేర్కొన్నారు. స్పోర్ట్స్‌క్లబ్‌కు సంబంధించి ఆదివారం సభ్యత్వ నమోదు ప్రారంభించారు. మొదటిరోజు ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, వ్యక్తిగత సహాయకులు మిస్కీన్‌తోపాటు 100 మంది సభ్యత్వాన్ని తీసుకున్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం



విరాళం అందిస్తున్న శ్రీనివాస్‌గౌడ్

జిన్నారం(పటాన్‌చెరు): మండలంలోని మాదారం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న మల్లికార్జున స్వామి ఆలయ నిర్మాణానికి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ కాటా శ్రీనివాస్‌గౌడ్ రూ.1.16లక్షలను విరాళంగా అందించారు. ఆదివారం ఆయన ఈ మొత్తాన్ని ఆలయ బాధ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు శ్రీనివాస్‌గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గోవర్ధన్‌గౌడ్, నాయకులు రాజుగౌడ్, సీతారాం సింగ్, కుమార్, రాజేందర్‌సింగ్, భజరంగ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి



నూతన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న దృశ్యం

పటాన్‌చెరు టౌన్: మేదరి మహేంద్ర దుకాణదారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు అంబదాస్ అన్నారు. పటాన్‌చెరు మండలం ఇంద్రేశం గ్రామ సమీపంలో ఆదివారం పటాన్‌చెరు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా నంది కంటి నర్సింలు, అధ్యక్షుడిగా లోకేదాస్, కార్యదర్శిగా పాతకోటి భిక్షపతి, ఉపాధ్యక్షుడిగా పోతుల మల్లేష్, కోశాధికారిగా శేఖర్‌ను ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఆ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీధర్ మహేంద్ర మాట్లాడుతూ దుకాణదారులు ఐక్యంగా ఉండి సమస్యలపై పోరాడాలన్నారు. కార్యక్రమంలో మేదరి మహేంద్ర సంఘం, వెదురు బొంగుల దుకాణ దారులు పాల్గొన్నారు.

రామలింగేశ్వర ఆలయంలో పూజలు



ప్రత్యేక అలంకరణలో రామలింగేశ్వరుడు

పటాన్‌చెరు టౌన్: పటాన్‌చెరు టోల్‌గేట్ సమీపంలోని శ్రీ రామలింగేశ్వర దేవాలయంలో మహాశివరాత్రి మండల పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు మహేశ్ తెలిపారు. సోమవారం ఉదయం 6 గంటల నుంచి రామలింగేశ్వర స్వామికి అభిషేకం, ప్రత్యేక పూజలు, అలంకరణ నిర్వహిస్తారాన్నరు. శివస్వాములకు, భక్తులు బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నదానం చేస్తారని, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్ని స్వామివారిని దర్శించుకోవాలని వారు కోరారు.

'కార్యదర్శిపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం'

జిన్నారం(పటాన్‌చెరు): మండలంలోని కొడకంచి గ్రామంలోని ఆదినారాయణ స్వామి ఆలయ ఉత్సవాలకు సంబంధించి తైబజార్ పన్నులను జీపీ ఆధ్వర్యంలో వసూలు చేసుకుంటామంటూ కార్యదర్శి నోటీసు ఇవ్వడం సరికాదని ఆలయ ట్రస్ట్ చైర్మన్ రామాజీరావు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఈ ఆలయం దేవాదాయశాఖ పరిధిలో ఉందని, కార్యదర్శి నోటీస్ విషయంపై జిల్లా కలెక్టర్, డీపీఓలకు ఫిర్యాదు చేస్తామని ఆయన తెలిపారు. ఈఓ ఏకపక్షంగా వ్యవహరిస్తూ, ఉత్సవాలకు భంగం కలిగించేలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్, డీపీఓ, డీఎల్‌పీఓ, ఎంపీడీఓలకు ఫిర్యాదు చేస్తామన్నారు. పంచాయతీ కార్యదర్శి తీరుపై న్యాయ పోరాటం చేస్తామన్నారు

మొక్క..నీటి చుక్కేది?

- ఎండుతున్న మొక్కలు
- పట్టించుకోని అధికారులు



నరేంద్రనగర్ కాలనీలోని ప్రకృతి వనం



ప్రకృతి వనంలో ఎండిన మొక్కలు

పటాన్‌చెరు: మొక్కల పెంపకంతో స్వచ్ఛమైనగాలి, ఆక్సిజన్, చేకూరడమే కాకుండా కాలుష్యాన్ని తగ్గించడంలో పచ్చదనం ఎంతో ఉపయోగపడుతుంది. ముఖ్యంగా ప్రకృతి వనంలో మొక్కల పెంపకంపై సరైన శ్రద్ధ చూపడం లేదు. అమీన్‌పూర్ పట్టణంలోని ప్రకృతి వనంలో మొక్కలు ఎండిపోతున్నాయి. నరేంద్రనగర్ కాలనీలో నాటిన మొక్కలు ఎండిపోయాయి. మొక్కలకు పెట్టిన ఊత కర్రలు కూడా నెలకొరిగాయి. మొక్కలకు నీరు పోసి పెంచడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలుస్తుంది. ప్రకృతి వనంలో పిల్లలు ఆడుకునే ఆట పరికరాలు కూడా ఇప్పటి వరకు వినియోగంలోకి తేలేదు. అధికారులు ఈ విషయంలో ఎంత అశ్రద్ధగా ఉన్నారో తెలుస్తుంది. మొక్కలకు నీరు పోసి పెంచే వారేరని స్థానికులు అధికారులను ప్రశ్నిస్తున్నారు. ప్రతి ఏటా నాటుతున్న మొక్కల సంఖ్య, ఎండిపోయిన మొక్కల సంఖ్య, పెరిగిన మొక్కలకు లెక్కా పత్రమూ లేదు. మొక్కలు నాటేటప్పుడు చేసే ఆర్భాటం, ప్రచారం అంతా ఇంతా కాదు. మొక్కలు నాటే రోజు ఉండే హడావిడి ఆ తరువాత ఉండడం లేదు. వాటిని పట్టించుకునే అధికారే కరువయ్యారని పచ్చదనం ప్రేమికులు చెబుతున్నారు. మొక్కలు నాటి వాటి పెంపకంపై పాలకులు దృష్టి పెట్టడంలేదు. మొక్కల పెరుగుదలపై ప్రజల్లో చైతన్యం తేవాల్సిన పాలకులు ఆ సంగతిని పూర్తిగా విస్మరించారు. నాటిన మొక్కల పెంపకంపై దృష్టి పెట్టడం లేదు. ఇక రోడ్డు పక్కన పెరుగుతున్న మొక్కల సంగతి చెప్పనక్కర్లేదు. నరేంద్రనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన ప్రకృతి వనంలో మొక్కలను పెంచాలని, అక్కడ ఓపెన్ జిమ్‌ను ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

మొక్కల పెంపకంపై దృష్టి పెడతాం

ఈ విషయంలో మున్సిపల్ కమిషనర్ సుజాతను వివరణ కోరగా ఆ పార్కులో మొక్కల పెంపకంపై దృష్టి పెడతామని వారు చెప్పారు. పిల్లలు ఆడుకునేందుకు ఏర్పాటు చేసిన వస్తు సామాగ్రిని పూర్తి వినియోగంలోకి తెస్తామన్నారు. కాంట్రాక్టర్ కుటుంబీకులు అనారోగ్యం బారిన పడడంతో ఆటవస్తువుల పనులు పెండింగ్‌లో ఉన్నాయని కమిషనర్ వివరించారు.

సుజాత, మున్సిపల్ కమిషనర్

'గౌడ్స్‌కు అండగా ఉంటాం'



కేలండర్ ఆవిష్కరిస్తున్న మంత్రి శ్రీనివాస్ గౌడ్

సంగారెడ్డి టౌన్ : గౌడ్స్‌కు బీఆర్‌ఎస్ అండగా ఉంటుందని ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం గౌడ జన హక్కుల పోరాట సమితి సంగారెడ్డి జిల్లా రూపొందించిన కేలండర్‌ను ఆదివారం ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు యాదగిరి గౌడ్, ప్రధాన కార్యదర్శి కోనాపురం ఆంజనేయులు గౌడ్, నాయకులు శేఖర్ గౌడ్, మల్లేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అందోల్ తిరుమల ఫౌండేషన్‌కు పురస్కారం



శ్యాంనాథ శర్మను సత్కరిస్తున్న దృశ్యం

జోగిపేట(అందోల్): వివిధ రంగాల్లో విశిష్ట సేవలను గుర్తించి వరంగల్‌లో కన్నతల్లి ఫౌండేషన్ పురస్కారాలను ఆదివారం అందజేశారు. అందోలుకు చెందిన శ్రీ తిరుమల ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు సేవా చేస్తున్న వారిని గుర్తించి పురస్కారాలు అందజేశారు. భక్త రాందాస్ పదవతరం వారసుని చేత తిరుమల ఫౌండేషన్ గౌరవ అధ్యక్షుడు శ్యాంనాథ శర్మ సంక్రాంతి జాతీయ పురస్కారం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ తిరుమల ఫౌండేషన్ అధ్యక్షుడు రొయ్యల శేఖర్, ఉపాధ్యక్షుడు వెండికొల్ శివప్రసాద్, ప్రధాన కార్యదర్శి తోట్ల రామకృష్ణ, రొయ్యల సత్యం, కోశాధికారి ఆది అశోక్, సలహాదారులు రాజు, ప్రవీణ్ కుమార్, నరేష్, సందీప్, అక్షయ్‌లు పాల్గొన్నారు.

పనుల నాణ్యతను పట్టించుకోని అధికారులు

నారాయణఖేడ్: సీసీ రోడ్లు, మురుగు కాల్వలు, పలు భవనాల పనుల్లో నాణ్యత లోపిస్తుందని, సంబంధిత పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు పట్టించుకోవడం లేదని సీసీఎం ఖేడ్ కన్వీనర్ చిరంజీవి ఆరోపించారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇసుకకు బదులు అధికశాతం రాతిపొడిని వాడుతున్నారని అన్నారు. క్యూరింగ్ సైతం సక్రమంగా ఉండడంలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోషప్ప, సిద్దు, సాయిలు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో మనస్సుకు ప్రశాంతత



పూజలు చేస్తున్న సర్పంచ్ నీలం మధు

పటాన్‌చెరు టౌన్: ఆధ్యాత్మిక కార్యక్రమాలతో మనస్సుకు ప్రశాంతత లభిస్తుందని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు, చిట్కుల్ సర్పంచ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని మహంకాళి ఆలయంలో అఖండ హరి కీర్తన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సంకీర్తనలో ఆయన పాల్గొని పూజలు చేశారు. హరేరామ హరేకృష్ణ సంకీర్తనలతో 24 గంటలపాటు భగవంతుడి సన్నిధిలో గడపటం మంచి విషయమని అన్నారు. ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలకు తాను ఎప్పుడు ముందుంటానని, ఎటువంటి సహకారం కావాలన్నా అందిస్తానని తెలిపారు. అనంతరం నిర్వాహకులు నీలం మధును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కిషన్ ప్రసాద్, సంతోష్ సింగ్, ధనుష్ శర్మ, మనోజ్ కుమార్, మున్నా యాదవ్, అయోధ్య, లలన్ సింగ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ పనుల్లో వేగం పెంచాలి



ఝరాసంగం(జహీరాబాద్): ఆలయ పనుల్లో వేగం పెంచాలని అధికారి శివకుమార్ పేర్కొన్నారు. ఆదివారం కేతకీ సంగమేశ్వర ఆలయంలో ధర్మశాల కూల్చేత పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20 రోజుల్లో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆలయ పనులను త్వరిత గతిన నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యుడు లక్ష్మయ్య పాల్గొన్నారు.

◆ 1న మహాపడిపూజ

నారాయణఖేడ్: పట్టణంలోని శ్రీ కాశివిశ్వేశ్వర స్వామి ఆలయ ఆవరణలో ఫిబ్రవరి 1న సాయంత్రం శివస్వాముల ఆధ్వర్యంలో మహాపడిపూజ నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ బాధ్యులు తెలిపారు.

◆ ఐదుగురికి కోవిడ్ టెస్టులు

పటాన్‌చెరు టౌన్: పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కరోనా నిర్ధారణ పరీక్షలు కొనసాగుతున్నాయి . ఆదివారం ఐదుగురికి కోవిడ్ ర్యాపిడ్ టెస్టులు నిర్వహించగా అందులో అందరికీ నెగెటివ్ వచ్చినట్లు వైద్యసిబ్బంది మనోహర్ తెలిపారు.

◆ వర సిద్దివినాయక ఆలయ వార్షికోత్సవం

జహీరాబాద్ టౌన్: పట్టణంలోని ఆర్యనగర్‌లో శ్రీ వర సిద్దివినాయక స్వామి ఆలయ తొమ్మిదో వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు నామరవికిరణ్ గుప్త, నారాయణరెడ్డి, నగేష్, అరుణ్, నరేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

◆ కిచ్చన్నపల్లిలో మన్‌కీబాత్



జోగిపేట(అందోల్): అందోల్ నియోజకవర్గం బీజేపీ కన్వీనర్ ఉదయ్ బాబూమోహన్ కిచ్చన్నపల్లిలో ఏర్పాటు చేసిన మన్‌కిబాత్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శేఖర్‌గౌడ్, సాయి, రమేశ్, ముదిరాజ్, శివచందర్, గోవర్ధన్, రఘు పాల్గొన్నారు.

ఉర్సు మత సామరస్యానికి ప్రతీక



ఉర్సు ఉత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

రామచంద్రాపురం(పటాన్‌చెరు): ఉర్సు మత సామరస్యానికి ప్రతీక అని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రామచంద్రాపురంలో జరిగిన ఉర్సు ఉత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలకు సమ న్యాయం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బూరుగడ్డ పుష్ప నగేష్, బీఆర్‌ఎస్ నాయకులు ఆదర్శ్ రెడ్డి, పరమేష్ యాదవ్, సోయల్, కృష్ణ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

జిన్నారం(పటాన్‌చెరు): బొల్లారం మున్సిపల్ పరిధిలో ఆదివారం ఉర్సు ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ రోజారాణి, వైస్ చైర్మన్ అనిల్‌కుమార్ రెడ్డి, కౌన్సిలర్ చంద్రారెడ్డి, చిట్కుల్ సర్పంచ్ నీలం మధు, బీఆర్‌ఎస్ కార్మిక విభాగం నాయకులు వరప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

'ప్రభుత్వ భవనంలోకి మార్చాలి'

సదాశివపేట(సంగారెడ్డి): సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ప్రభుత్వ భవనంలోకి మార్చాలని సీపీఎం ఏరియా కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని పట్టణానికి దూరంగా ఓ ప్రైవేట్ భవనంలోకి మార్చాలని అధికారులు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం మార్చాలని ఆయన కోరారు.

నేడు కుస్తీ పోటీలు

రాయికోడ్(అందోల్): కర్చల్‌లో కొనసాగుతున్న జాతర సందర్భంగా సోమవారం కుస్తీ పోటీలు నిర్వహిస్తారని సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, జాతర నిర్వాహకులు తెలిపారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి కుస్తీ ప్రారంభమవుతాయని వారు పేర్కొన్నారు.

పిల్లలకు వాహనాలు ఇవ్వొద్దు

ఎస్‌ఐ వెంకట్‌రెడ్డి

నారాయణఖేడ్: పిల్లలకు వాహనాలు ఇవ్వొద్దని ఖేడ్ ఎస్‌ఐ వెంకట్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పిల్లలకు వాహనాలు ఇవ్వొదని తల్లిదండ్రులకు సూచించారు. మేజర్లు డ్రైవింగ్ లైసెన్సులు లేకుండా అతివేగంగా, ట్రిపుల్ రైడింగ్ చేయొద్దని పేర్కొన్నారు. 26న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థి అతివేగంగా, లైసెన్సు లేకుండా ద్విచక్రవాహనంపై కళాశాల నుంచి స్వగ్రామానికి వెళుతూ వాహనం అదుపుతప్పి చెట్టుకు ఢీకొనడంతో మృతి చెందిన విషయాన్ని గుర్తు చేశారు.

కరాటేలో విద్యార్థుల ప్రతిభ

మనోహరాబాద్(తూప్రాన్): మేడ్చల్ జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన నేషనల్ లెవల్ కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో కాళ్ళకల్‌కు చెందిన విద్యార్థులు రాణించారు. చాంపియన్ షిప్ పోటీల్లో తమ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి గోల్డ్ మెడల్, చాంపియన్ షిప్‌లు సాధించినట్లు షన్‌షోన్ బుడోకాన్ కరాటే క్లబ్ కరాటే మాస్టార్‌లు నర్సింగరావు, మల్లేశ్,నమిక్ షాటోకాన్, కరాటే ఆర్గనైజేషన్ మాస్టర్లు జనార్దన్, ఇంద్రసేన, హరినాథ్ తెలిపారు.

క్రీడలకు సంపూర్ణ సహకారం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్ చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు: క్రీడల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన జీఎంఆర్ ఓపెన్ టు ఆల్ వాలీబాల్ టోర్నమెంట్‌ను ఆదివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఏడాది పొడవునా వివిధ క్రీడా అంశాల్లో పోటీలు నిర్వహించడం సంతోషకరంగా ఉందన్నారు. చదువు, శారీరక ధారుఢ్యం, మానసిక ఉల్లాసం కోసం క్రీడలు అవసరమని అన్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచితే ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. రెండు రోజుల పాటు జరగనున్న టోర్నమెంట్‌లో 32 జట్లు పాల్గొంటున్నాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షుడు హనుమంత్ రెడ్డి, క్రైం సీఐ బీసన్న, జాతీయ వాలీబాల్ అంపైర్లు అమేర్, శ్రీనివాస్ రెడ్డి, మహేందర్, ముస్తఫా, నిర్వాహకులు యంజాల్ సాయి, క్రీడాకారులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమానికి కృషి

పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని శెట్టిబలిజల సంక్షేమానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం పట్టణ పరిధిలోని బంగారుగడ్డ వద్ద ఏర్పాటు చేసిన శెట్టిబలిజల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో శెట్టిబలిజలకు తగిన ప్రాధాన్యం కల్పిస్తామని, సొంత నిధులతో బంగారుగడ్డ పరిధిలో 600 గజాల స్థలాన్ని కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న సీఎం కేసీఆర్‌కు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, పాల్గొన్నారు.

త్వరగా కోలుకోవాలంటూ పూజలు



పూజలో బీజేవైఎం నాయకులు

నారాయణఖేడ్: ఎస్‌ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలనే డిమాండ్‌తో బీజేవైఎం ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లో ఛలోడీజీపీ చేపట్టగా పోలీసులు విచక్షణారహితంగా చేసిన లాఠీచార్జిలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భానుప్రకాష్, ఇతర బాధ్యులు అరుణ్‌కుమార్, పుల్లెల శివ తీవ్రంగా గాయపడ్డారు. ఈ సందర్భంగా వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు బీజేవైఎం నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ రాజశేఖర్‌గౌడ్, అధికారప్రతినిధి సతీష్‌కుమార్, అసెంబ్లీ కోకన్వీనర్ పట్నం మాణిక్, నాయకులు సాయిసాగర్, అశోక్, బీజేపీ నాయకులు శ్రీకాశివిశ్వేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

'పార్లమెంట్ భవనానికి అంబేడ్కర్ పేరు పెట్టాలి'



మాట్లాడుతున్న మహేశ్వర్‌రాజ్

జహీరాబాద్: పార్లమెంట్ భవనానికి అంబేడ్కర్ పేరు పెట్టాలని నామకరణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ మహేశ్వర్‌రాజ్ డిమాండ్ చేశారు. ఆదివారం జహీరాబాద్ ఏషియన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన నేత అంబేడ్కర్ అని కొనియాడారు. పార్లమెంట్ భవనానికి అంబేడ్కర్ పేరు పెట్టడం సహేతుకంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు ఆనంద్‌రావు, ఉషాకాంత్, నర్సింహులు, క్రిష్ణ, రాంచందర్, భీంవంశీ, శ్రీనివాస్, విష్ణు, రాములు, శరణ్, మక్సూద్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో బోనాలు



ఊరేగింపులో పోతురాజుల విన్యాసం

ఝరాసంగం(జహీరాబాద్): బీరప్ప దేవత యంత్ర మూర్తి స్థిర విగ్రహ ప్రతిష్ఠాపనలో భాగంగా బోనాల ఊరేగింపు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆదివారం ఎల్గోయి గ్రామంలో కురుమ యాదవ సంఘం, గ్రామస్తులు బోనాల ఊరేగింపు నిర్వహించారు. డప్పు చప్పుళ్లు, పోతురాజుల విన్యాసాల మధ్య బోనాల ఊరేగింపు వైభవంగా కొనసాగింది. ఆలయానికి చేరుకున్న భక్తులు స్వామివారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఓం ప్రకాష్ పాటిల్, ఎంపీటీసీ సభ్యురాలు సంగీత గుండప్ప, నిర్వాహకులు కిష్టన్న యాదవ్, దండు గుండప్ప, తదితరులు పాల్గొన్నారు.

మంచి పనులే చిరస్థాయిగా నిలుస్తాయి

బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు, సర్పంచ్ నీలం మధు



కార్యక్రమంలో మాట్లాడుతున్న నీలం మధు

రామచంద్రాపురం(పటాన్‌చెరు): మనం చేసే మంచి పనులే చిరస్థాయిగా నిలుస్తాయని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు, చిట్కుల్ సర్పంచ్ నీలం మధు అన్నారు. ఆదివారం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని విద్యుత్‌నగర్‌లో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తను ఎన్నో కష్టాలు ఎదుర్కొని ఈ స్థాయికి చేరుకున్నట్టు చెప్పారు. పేదల కష్టసుఖాల్లో పాలు పంచుకోవడం తన అదృష్టమని చెప్పారు. అందులో భాగంగా పదిమందికి మేలు చేసే కార్యక్రమాలను చేపడుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ నగర్ వాసులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయంతో బోరు



కేరూర్ ముదిరాజ్ సంఘం వద్ద బోరువేయిస్తున్న దృశ్యం

వట్‌పల్లి(అందోల్): కేరూర్ ముదిరాజ్ సంఘం భవనం వద్ద జిల్లా అధ్యక్షుడు పులిమామిడి రాజు బోరు వేయడానికి ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ కులమతాలకతీతంగా సామాజిక సేవ చేయడానికి తాను ముందుంటనన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.నారాయణ, అందోలు నియోజక వర్గం కన్వీనర్ డిబి నాగభూషణం, చాపల వెంకటేశం, మాజీ సర్పంచ్ శివ చందర్, పీఏసీఎస్ చైర్మెన్ వినోద్ గౌడ్, కెరూర్ మాజీ సర్పంచ్ సత్యనారాయణగౌడ్, ప్రభాకర్ ముదిరాజ్, శ్రీనివాస్, పి.నారాయణ, నర్సింలు, ఆకుల యాదగిరి పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి



చైర్మన్ పాండురంగారెడ్డిని సన్మానిస్తున్న కాలనీ సంఘం ప్రతినిధులు

పటాన్‌చెరు: అమీన్‌పూర్‌లో ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి తెలిపారు. ఆదివారం వార్డు నెంబర్ 5 మాధవపురి హిల్స్ కాలనీలో రూ.85లక్షలతో చేపట్టిన సీసీరోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా కాలనీల ప్రజలు, సంక్షేమ సంఘం ప్రతినిధులు చైర్మన్ టీపీఆర్‌ను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అభివృద్ధికి పెద్దపీట వేస్తుందన్నారు. శ్రీకృష్ణ బృందావన్ త్రిపుర కాలనీ, కెవిఆర్ కాలనీ, మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాలను ఆయన ప్రారంభించారు. పేదల కోసం స్వచ్ఛంద సంస్థలు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుజాత, కౌన్సిలర్లు మహాదేవరెడ్డి, ఉపేందర్ రెడ్డి, గోపాల్, బిజిలి రాజు, కొల్లూరి మల్లేష్, కృష్ణ, మున్నా పాల్గొన్నారు.